

నేటి దినపత్రిక

# సూర్య

అన్నమయ్య

www.suryaa.com

శుక్రవారం | 27 జూన్ 2025

పేజీలు 8


# అవినీతి అక్రమాలకు కేరాఫ్ మద్యం గోడౌన్

- పది బాటిల్స్ డ్యామేజ్‌కు బదులుగా ముప్పైగా లెక్కలు
- రిటైర్డ్ అయిన వ్యక్తినే ఏఓగా కొనసాగింపు
- ఏఓ ద్వారా అక్రమాలకు పాల్పడుతున్న వైనం
- యస్.ఓ నరేంద్ర, ఏ.యస్.ఓ శ్రీనివాస్‌లు తారుమారు లెక్కలు





**మదనపల్లి, మేజర్ న్యూస్:** అవినీతి అక్రమాలకు కేరాఫ్‌గా మద్యం గోడౌన్ నిలుస్తుంది. మండలంలోని పుంగనూరు రోడ్డు వలసపల్లె సమీపంలో ఉన్న మద్యం గోడౌన్ నందు అధికారులు చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. అక్కడ జరిగే అక్రమాలు తెలిస్తే ఎవరైనా అవాక్కు అవ్వాల్సిందే.. అక్కడ జరిగే విషయాలను బయటకు రానివ్వకుండా వ్యవహరించడం వారి నైజం.. పలువురు బయటరాష్ట్రాల నుండి తెచ్చుకుంటున్న మద్యం బాటిళ్ల ను అధికారులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేస్తారు. పై అధికారుల ఆదేశాల మేరకు కొన్ని రోజుల తరవాత ఆ మధ్యాన్ని లెక్కపెట్టి తొక్కించడం, లేకపోతే కాల్చడం చేస్తారు..ఈ గోడౌన్ నుండి బి.కొత్తకోట, పిటిఎం, ములకల చెరువు, కురుబలకోట, పెద్దమండ్యం, తంబాలపల్లి, వాయల్పాడు పీలేరు,సదుం, కలికిరి, చౌడేపల్లి పుంగనూరు, తదితర మండలాల్లో ఉన్న 74 మద్యం షాపులకు సంబంధించిన స్టాక్ ను ఇక్కడ ఉంచుతారు. ఆయా షాపుల యజమానులు కోరిన మద్యాన్ని సరఫరా చేస్తారు.. కొన్ని ప్రముఖ కంపెనీలకు చెందిన మద్యం బాగా సేల్స్ అవుతాయి.. మరికొన్ని సేల్స్ కాకపోవడంతో మిగిలిపోతాయి. దీంతో అవి ఎక్స్పైర్ అవుతాయి. ఆ మిగిలిన మద్యాన్ని ఆ కంపెనీకి చెందిన వ్యక్తుల సమక్షంలో నేలపాలు చేస్తారు.. ఈ విధంగా డిఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు స్టోర్ ఆఫీసర్ నరేంద్ర,652 పోస్టర్ కంపెనీ కి చెందిన బాక్సులలో ఉన్న మధ్యాన్ని నేలపాలు చెయ్యడం జరిగింది.. ఈ తతంగం అంత కరెక్ట్ గా చేశారు. మరి బయట రాష్ట్రాల నుండి తరలిస్తున్న మద్యం మిగతా 2లో



## తండ్రి మందలింపుతోనే ఆత్మహత్య

-నిజ నిర్ధారణ కమిటీ వెల్లడి

-సృజన ఆత్మహత్యకు కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్:** రాయచోటి మండలం మిట్టవాళ్ళపల్లి కి చెందిన మైనర్ బాలిక చంద్రగిరి సృజన(15)ను ఫోన్లలో మాట్లాడవద్దని ఆమె తండ్రి మందలించి నందువలనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు నిజ నిర్ధారణ కమిటీ విచారణలో వెల్లడైందని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్రసహాయ కార్యదర్శి టి.ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు పేర్కొన్నారు. ఈనెల 11న మైనర్ బాలిక సృజన తన స్వగృహంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై నిజనిర్ధారణ కమిటీ టి.ఈశ్వర్ ఎస్.రామాంజనేయులు టి.రమేష్, వి.శ్రీనివాసులు, వై.గిరిబాబు యాదవ్ నిజ నిర్ధారణ కమిటీ గా ఏర్పడి మైనర్ బాలిక స్వగ్రామాన్ని సందర్శించి తల్లిదండ్రులను గ్రామస్తులను పోలీసులను విచారించి వాస్తవాలు సేకరించినట్టు వారు తెలిపారు. విచారణ అనంతరం నిజనిర్ధారణ కమిటీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ మైనర్ బాలిక సృజన ప్రతిరోజు రాత్రి వేళల్లో తన తల్లిదండ్రుల ఫోన్ల ద్వారాగంటలకు కొద్ది మాట్లాడటాన్ని ఆమె తల్లిదండ్రులు అనేక దఫాలు వారించినప్పటికీ మైనర్ బాలిక ఫోన్లలో మాట్లాడడం ఆపనందున 20 రోజుల క్రితం సృజన తండ్రి ఆమెను తిట్టి కొట్టినట్లు కమిటీ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఆ సందర్భంగా సృజన విషంతాగి ఉరి వేసుకోవడానికి మిగతా 2లో

## అణుబాంబు కంటే ప్రమాదకరమైనది

# డ్రగ్స్ మహమ్మారి

-మాదకద్రవ్యాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫోన్ చేసి సమాచారం తెలపండి

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

-డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

-మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన ఏడేళ్లు జైలు

-జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** డ్రగ్స్ మహమ్మారి అణుబాంబు కంటే ప్రమాదకరమైనదని, మాదకద్రవ్యాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫోన్ చేసి సమాచారం తెలపాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర యువజన, క్రీడలు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తదితరులు గురువారం ఉదయం రాయచోటి పట్టణంలో శివాలయం సర్కిల్ నుండి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీని శివాలయం సర్కిల్ నుండి నేతాజీ సర్కిల్ వరకూ (బంగ్లా) వరకు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి అణు బాంబుకంటే శక్తి వంతమైనదని ఇది భారతదేశంమే కాదు యావత్ ప్రపంచాన్ని పనికిస్తోందని పేర్కొన్నారు. డ్రగ్స్ అనే మహమ్మారిని మిగతా 2లో



## పార్టీ పరిశీలకుల అభిప్రాయ సేకరణకు సహకరించండి

### -దాసరిపల్లి జయచంద్రారెడ్డి

**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా తమ వంతు పూర్తి సహకారం అందించాలని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన పార్టీ ప్రధాన కార్యాలయంలో తంబళ్లపల్లె మండలం గుండ్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రెడ్డప్ప నాయుడు ను అభినందించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ పరిశీలకుల అభిప్రాయ సేకరణకు అందరూ సహకరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని సూచించారు. పార్టీ పదవులు రానివారు బాధపడరాదని భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రతి తెలుగుదేశం కార్యకర్త విభేదాలు మరిచి ఐకమత్యంతో ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. గత ఐదేళ్ల వైకాపా అరాచక పాలన ఎండ గడుతూ కూటమి పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఇంటి గడపలో తెలియజేయాల్సిన బాధ్యత మీదేనన్నారు. తమ్మళ్ళపల్లి నియోజకవర్గంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ప్రజాభిమానం పొంది తిరుగులేని మెజారిటీ సాధించి వైకాపా ను చావు దెబ్బ తీయాలని ఉత్తేజపరిచారు. నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు తమ పరిధిలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని ప్రతి టిడిపి కుటుంబ సభ్యుల్ని కలుపుకుని ఐకమత్యంతో ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట తంబళ్లపల్లె సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డికోట బి.ఎం.ఆర్,మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ నాయుడు, రామ్మోహన్ తంబళ్లపల్లె మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతి అక్రమాలకు కేరాఫ్ మద్యం గోడౌన్

**(మొదటి పేజీ తరువాయి)** బాటిళ్ల ను డీసీ ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న అధికారులు 4410 బ్రేకేజ్ అయిన బీరు నెక్స్ , అధికారులు కంపెనీకి చెందిన వ్యక్తుల సమక్షంలో కాలుస్తామంటారు..కానీ అధికారులు, కంపెనీ వ్యక్తులు ఉండరు..వందో లేక రెండు వందల బాటిల్స్ ను కుప్ప గా పెట్టి కాల్చేస్తారు.. లెక్కల్లో మాత్రం 4410 ఉన్నట్లు చూపిస్తారు..డి. యమ్. శ్రీనివాస్, యస్. ఓ నరేంద్ర ల కనుసన్నల్లో ఈ వ్యవహారం నడుస్తుంది. పలు కంపెనీ సంస్థ నుండి మద్యం బాక్సులు లోడ్ చేసుకుని మదనపల్లి గోడౌన్ వస్తుంది. ఇక్కడ అన్లోడ్ చేసే సమయంలో పది బాటిల్స్ డ్యామేజ్ అయితే 30 బాటిల్స్ గా ఏ. ఓ పద్మనాభం ద్వారా లెక్కలు రాయిస్తారు. డామేజ్ కాకపోయినా ఈ నెలలో 569 బాటిల్స్ డ్యామేజ్ అయినట్లు దొంగ లెక్కలు చూపించడం జరిగింది.. డ్యామేజీ అయిన బాటిల్లను బహిరంగంగా కౌంట్ చేయకుండా కేవలం కొన్ని మాత్రమే కాల్చినట్లు చూపించడం కోసమెరుపు. ఏఓగా రిటైర్డ్ అయినా కూడా ఆయన నే కొనసాగిస్తున్నారు.. లెక్కలు తారుమారు చేయడంలో దిట్టగా పేరుపొందాడు.. ఈ విషయంపై డిఎం శ్రీనివాస్ ను వివరణ కోరగా ఏవో కు మేమే జీతం ఇస్తున్నామని తెలిపారు.. ఎటువంటి అక్రమాలు జరగలేదని బదులిచ్చారు.

## గోడౌన్ నందు భారీ స్థాయిలో అవినీతి

మద్యం గోడౌన్ నందు భారీ స్థాయిలో అవినీతి, అక్రమాలు జరుగుతుందనడానికి పలు ఉదాహరణలు ఉన్నాయి.. మద్యాన్ని నేలపాలు చేసేటప్పుడు, బీర్ బాటిళ్ల బాక్సులను కాల్చే సమయంలో పాత్రికేయులు కౌంట్ చేసి, ఫొటోస్ వీడియోస్ తీస్తుండగా అధికారులు, సెక్యూరిటీ అడ్డుకోవడం విశేషం.. పాత్రికేయుల సమక్షంలో కౌంట్ చేయమని అడగ్గా అధికారులు రావాల్సి ఉందని సమాధానం దాటవేశారు.. కానీ అధికారులు మాత్రం వచ్చి ఉండరు.. ఎవరూ లేని సమయంలో కొన్ని బాటిల్స్ కాల్చేసి వారు అనుకున్న విధంగా లెక్కలు ఎంట్రీ చేసేసుంటారు.. మరి అవినీతి, అక్రమాలు జరగకపోతే అధికారులకు ఉలిక్కిపాటు ఎందుకు అర్థం కావడం లేదు.. తప్పుడు లెక్కలు రాయిస్తున్న ఎస్ఓ నరేంద్ర పై డిఎం శ్రీనివాస్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదు.. ఈ తతంగానికి డి ఎం శ్రీనివాస్ సహకరిస్తున్నారా? అందుకనే చర్యలు తీసుకోవడం లేదా? ఇలా పలు అనుమానాలకు దారితీస్తుంది.. పాత్రికేయుల సమక్షంలో కాల్చడం నేలపాలు చేయడం చేయొచ్చు కదా?? మరి అలా ఎందుకు చేయడం లేదు అని పలువురు అభిప్రాయపడుతున్నారు.. అక్కడ పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతున్నాయన్న ఊహగాహనాలకు బలం చేకూరుతుంది..ఈ వ్యవహారం పై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## తండ్రి మందలింపుతోనే ఆత్మహత్య

**(మొదటి పేజీ తరువాయి)**ప్రయత్నించినట్లు తమ విచారణలో తేలిందన్నారు. అంతకుమునుపు కూడా ఉరివేసుకుంటానని సృజనబెదిరించినట్లు కమిటీ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈనెల 11న కూడా తన స్వగృహం లోకి సృజన వెళ్లి ఆత్మహత్య చేసుకుంటానని ఇంట్లోకి వెళ్లి గడి పెట్టుకున్నప్పుడు గత సంఘటనలను దృష్టిలో పెట్టుకుని ఆమె తల్లి పరమేశ్వరి, సమీప బంధువు రజిత సృజనను ఎగతాళిగా మాట్లాడుతూ ఎన్నాళ్లు బెదిరిస్తావు మమ్మల్ని ఉరి వేసుకోవడానికి తాడు తెచ్చి ఇవ్వమంటావా తాగి చావడానికి వాస్మైల్ తెచ్చివ్వ మంటావా అని వ్యంగ్యంగా మాట్లాడంతో మనస్థాపానికి గురై 15 నిమిషాల్లోనే ఇంట్లో గడియ పెట్టుకుని సృజన నిజంగానే ఉరివేసుకున్నది. దీనికి తోడు సృజన తండ్రి చంద్రగిరి ఉత్తయ్య మరొక మహిళతో సన్నిహితంగా ఉండటం ఆమె ఇంటి వద్ద ఎక్కువ సమయం గడపడం వలన తరచుగా చంద్రగిరి ఉత్తయ్య తో ఆయన భార్య పరమేశ్వరి మృతురాలు సృజన నిత్యము గొడవలు పడుతూ ఉండేవారని తమ విచారణలో తేలిందని అన్నారు.

సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉన్న జెడిపిటి తారకరత్న( 23) ను, వికలాంగుడు వెంకటస్వామిని, మనీ అనే మరో మహిళను సృజన ఆత్మహత్య కేసులో అక్రమంగా ఇరికించినట్లు తమ విచారణలో తేలింది అన్నారు. మైనర్ బాలిక సృజన కు, జెడిపిటి తారకరత్న వరుసకు సోదరుడైనప్పటికీ వారిద్దరి మధ్య ప్రేమ కథను సృష్టించి సృజన ఆత్మహత్య కు కారణమని వారిని జైలు పాలు చేశారని తెలిపారు. ఆ సంఘటన జరిగిన రోజున తారకనాథ్ ఊర్లో లేకపోయినప్పటికీ సృజన ఆత్మహత్య కేసులో తారకనాథ మొదటి ముద్దాయిగా చేర్చారన్నారు. పోలీసులు నమోదు చేసిన కేసులో ఆరోపించినట్లుగా సృజన ఆత్మహత్యకు తారకనాథ కానీ వికలాంగుడు వెంకట స్వామి గాని, రేపన మణి కాదని నిజ నిర్ధారణ కమిటీ అభిప్రాయపడింది.సృజన ఆత్మహత్య కేసును పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని నిజనిర్ధారణ కమిటీ డిమాండ్ చేశారు.

# అణుబాంబు కంటే ప్రమాదకరమైనది డ్రగ్స్ మహమ్మారి





**(మొదటి పేజీ తరువాయి)** మొక్కగా ఉన్నప్పుడే తుంచి వేసే ఉద్దేశంతో విద్యార్థిని విద్యార్థులకు యువకులకు అవగాహన కల్పించి డ్రగ్స్ బారిన పడకుండా చూడాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డ్రగ్స్ బారినపడి చాలా కుటుంబాలు చిన్నాభిన్నమవు తున్నాయని, వేల మంది జీవితాలు నాశనం అవుతున్నాయిని, ఆర్థికంగా వెనకబడడం జరుగుతున్నదని అన్నారు. కొంతమంది విద్యార్థులు విద్యార్థులు తెలిసి, తెలియని వయసులో డ్రగ్స్ భారీన పడి జీవితం నాశనం చేసుకుంటు న్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు మాదకద్రవ్యాలు నియంత్రించడానికి గత సంవత్సర కాలం నుండి గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, మాదకద్రవ్యాలు వినియోగం మరియు నియంత్రణ గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ మండల పట్టణ ప్రాంతాలలో మాదకద్రవ్యాలు వినియోగం, అమ్మకం, రవాణా తదితర విషయాలు మీకు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని అన్నారు. మీరు తెలియజేసిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ సమాచారాన్ని తెలపడం వలన సమాజానికి, భావితరాలకు మేలు చేసిన అవుతారని తెలిపారు. ప్రభుత్వం మాదక ద్రవ్యలపై ఈగల్ టాస్క్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగిందని వీరు అనునిత్యం గమనిస్తూ ఉంటారని తెలిపారు. యువతీ యువకులు అందరూ రక్తదానం, అవయవదానం, అన్నదానం తదితర మంచి అలవాట్లను అలవర్చుకోవాలని, మంచి పనులను చేపట్టాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మాదక ద్రవ్యాలను ఉపయోగించడం వలన సమాజానికి, మనకు మన భవిష్యత్తు తరాల వారికి, విద్యార్థులకు ఎంత ప్రమాదకరము తెలియజేసేందుకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మాదకద్రవ్యాలు మనకు కనపడకుండా మన చుట్టూ చేరి మన కుటుంబాన్ని మన భవిష్యత్తును నాశనం చేస్తాయని అన్నారు. ఇందుకోసం మన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష కిలోల గంజాయి సీజ్ చేయడం జరిగిందని, పిల్లల భవిష్యత్తు ఉంటేనే రాష్ట్ర భవిష్యత్తు ఉంటుందని నమ్మి మన ముఖ్యమంత్రి దీనికి ఎంతో ప్రాముఖ్యతను ఇచ్చి ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ రోజున జిల్లాలోని వివిధ శాఖలు, విద్యాసంస్థలు మాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందని మదనపల్లి లో 6000 మందితో, రాజంపేటలో 2000 మరియు ప్రతి మండలాలలో 500 మందితో ఈమాదకద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమాజానికి చేసే చేటుని ప్రభుత్వం గుర్తించి అత్యంత మూలాల నుండి తొలగించాలనే ఉద్దేశంతో వ్యవస్థలన్నిటిని ఏకతాటిక వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలనే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ , పోలీస్ వ్యవస్థ, ప్రభుత్వ యంత్రాంగం అందరూ కలిసి మాదకద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను విద్యార్థిని విద్యార్థులకు యువతకు ప్రజలకు అందరికీ అవగాహన కల్పించి డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణానికి కృషి చేస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో విద్యార్థిని,విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల వినియోగం, అమ్మకం రవాణా చేయడం ద్వారా కేసులు పడి తద్వారా ఉద్యోగాలకు అర్హత సాధించక వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితిని గమనించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థిని,విద్యార్థులు, యువత కు

సషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం ద్వారా వీరికి అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. మీ తల్లిదండ్రులు వ్యయ ప్రయాసలకు గురై మీ భవిష్యత్తు బాగుండాలని ఉద్దేశంతో మీకు ఉన్నత చదువులు చదివించేందుకు స్కూల్లో కాలేజీలకు పంపుతున్నారని తెలిపారు. తెలిసో తెలియక కొంతమంది మాదకద్రవ్యాలకు బానిస గా మారుతున్నారని అన్నారు. మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మిన, నిల్వ ఉంచిన, రవాణా చేసిన నేరంగా పరిగణించబడుతుందని దీనికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని అన్నారు. అలాగే ఎవరైనా వినియోగించి చనిపోయిన అమ్మిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ మాదకద్రవ్యాలు వినియోగించడం వలన మన శరీరంలోని నాడీ వ్యవస్థ, నరాల బలహీనత , మానసిక, ఆందోళనపై పెరగటం నిద్ర పట్టకపోవడం, ఏకాగ్రత కోల్పోవడం తదితర దుష్ప్రభావాలను గురవుతారని తద్వారా జీవితాన్ని కోల్పోయి మన తల్లిదండ్రులకు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేసిన వారు అవుతానని ఉన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ పై అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డిఓ, అటవీ, వైద్య, విద్య, డ్రగ్స్ కంట్రోల్, రాయచోటి ఎమ్మార్వో, వివిధ శాఖల అధికారులు, ఐటిఐ, పాఠశాలల ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు,మహిళా సంఘాలు,తదితరులు పాల్గొన్నారు.



## ఉప ముఖ్యమంత్రిని కలిసిన సాయి లోకేష్



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజమండ్రిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ని జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సాయిల్ లోకేష్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి ద్వారా కలవడం జరిగినది . ఈ సందర్భంగా సాయి లోకేష్ కడప - రేణిగుంట నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులకు సంబంధించి అటవీ పర్యావరణ అనుమతులు రానందువల్ల పనులు మొదలు పెట్టుటకు ఆలస్యమవుతున్నదని , తక్షణమే స్పందించి ఈ సమస్యను ఉప ముఖ్యమంత్రి సంబంధిత అటవీశాఖ అధికారులకు అనుమతులు మంజూరు చేయుటకు తగుఆదేశాలు ఇవ్వమని వినతి పత్రంలో విన్నవించారు . ఈ రహదారిలో నిత్యము దాదాపు 15 వేల పైగా వాహనాలు ప్రయాణిస్తున్నాయని ఈ మధ్యకాలంలో ఈ రహదారిలో ఎక్కువ ప్రమాదాలు జరిగి చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారనీ ,దీనిని దృష్టిలో ఉంచుకొని త్వరగా అటవీ పర్యావరణ అనుమతులు మంజూరు చేయుటకు తగు చర్యలు తీసుకోమని విన్నవించారు.ఇందుకు పవన్ కళ్యాణ్ స్పందించి తాను తగురీతిలో చర్యలు వెంటనే చేపడతారని సాయి లోకేష్‌కి హామీ ఇచ్చారు.

## ప్రకృతి వ్యవసాయం కూరగాయలను వాడాలి



**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు, ఆకుకూరలు వాడటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు నని ప్రభుత్వవైద్యధికారి డాక్టర్ దిలీప్ గుప్తా వివరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లు డుతూ ప్రతి ఒక్కరు ఎటువంటి రసాయనిక పురుగు మందులు వాడకుండా, ప్రకృతి వ్యవసాయపద్ధతి లో పండిన కూరగాయలు, ఆకు కూరాలు వాడటంవలన ఆరోగ్యం గా ఉంటామని, మండలం లోనిప్రతి రైతు ప్రకృతి వ్యవసాయవిధానం లో పంటలు పండించాలని, అందులో పండిన కూరగాయలు, ఆకు కూరలు వాడాలని వివరించారు. ప్రతి బుధవారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో స్టాల్ ఏర్పాటుచేయడం జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ లు రామాంజనేయులు, వీర నాగయ్య, యూనిట్ ఇన్చార్జులు . యం. రాంమోహన్, పి. ఆంజనేయులు, ఎస్. వెంకటయ్య, సి డి యఫ్ రమేష్, ఐసిఆర్‌పిలు కొండమ్మ, సుమలత, లక్ష్మి, మజ్దారూన్, నాగలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంతో ఇల్లు దగ్ధం 15లక్షల ఆస్తినష్టం





**రామాపురం, మేజర్‌న్యూస్:** విద్యుత్ ప్రమాదంతో ఇల్లుదగ్ధం కాగా 15 లక్షల ఆస్తి నష్టం వాటిలినట్లు బాధితుడు రాం చెన్నారెడ్డి వాపోయాడు మండలంలోని బండపల్లి పంచాయతీ వెంకట రెడ్డి గారి పల్లె రామ్ చెన్నారెడ్డి బుధవారం రాత్రి ఇంట్లో జరిగిన విద్యుత్ ప్రమాదంవల్ల మంటలు వ్యాపించి ఇంట్లోని వస్తువులు బూడిద పాలు అయ్యాయి అన్నారు. రెండు సోఫాలు 40 పట్టు చీరలు బంగారు1.50 లక్షల నగదు రెండు డబల్ కాట్ మంచాలు కాలి వంట సామాగ్రి బూడిద అయ్యాయన్నారు లక్కిరెడ్డిపల్లి ఫైర్ స్టేషన్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు అప్పటికే జరగవలసిన నష్టం జరిగిందని బాధితులు వాపోయారు ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు వాపోయారు.

## క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముడుంపాడు గ్రామపంచాయతీలో కురవపల్లి నందు క్షయ వ్యాధిపై డాక్టర్ రుబీనా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా మాట్లాడుతూ క్షయ వ్యాధి అనేది ఊపిరితిత్తులను ఎక్కువగా ప్రభావితం చేసే అంటువ్యాధి అని ఈ వ్యాధి శరీరంలోనే ఇతర భాగాలు కూడా యాపించవచ్చని ఈ వ్యాధి సాధారణ లక్షణాలు రెండు వారాలు పాటు ఎక్కువగా దగ్గు రావడం చాతి నొప్పి, జ్వరం, బరువు తగ్గడం రాత్రి వేళలో చెమటలు పట్టడం అసట ఆకలి లేకపోవడం అంటివి ఈ వ్యాధి లక్షణాలని, ఈ వ్యాధి లక్షణాలు ఉన్నవాళ్లు గళ్ళ పరిస్థితి చేయించుకుని ఆరు నెలలపాటు మందులు వాడితే జబ్బు పూర్తిగా నయమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, ఎంపీహెచ్వో వీరనారాయణ, సిహెచ్ఓ ఎంపీహెచ్ఏ జైపాల్, సిహెచ్ఓ ప్రేమలత, సిహెచ్ఓ ఏఎన్ఎంలు సల్మహాన్, ఏఎన్ఎం సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# మారకద్రవ్యాల వినియోగం ప్రాణాంతకం







**పుల్లంపేట, మేజర్ న్యూస్:** మత్తుతో భవిష్యత్తు చిత్తవుతుందని, మారకద్రవ్యాలు వాడడం వలన ప్రాణాల పోవడంతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు పావుగా తయారవుతారని అధికారులు తెలియజేశారు. గురువారం పుల్లంపేట మండలం నందు మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా నివారణ అనే అంశంపై మండల పరిషత్ కార్యాలయం పుల్లంపేట నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి , తహసిల్దార్ , పోలీస్ శాఖ, మండల విద్యాశాఖ అధికారి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు టీచర్లు పాల్గొనడం జరిగినది. తదుపరి మండల పరిషత్ కార్యాలయం పుల్లంపేట నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేపించడం జరిగినది.

## ఘనంగా అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం

**-డ్రగ్స్ వాడకం వలన మానవ ఎదుగుదలకు ఆటంకం**

**-మానవ శరీరం అంతా పూర్తి నిర్వీర్యం చేస్తుంది**

**-అవగాహన కల్పిస్తున్న భారీ ర్యాలీ**







**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల అధికారులు మరియు పాఠశాల, కళాశాల విద్యార్థిని విద్యార్థులతో అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా రాజంపేట రూరల్ సి.ఐ. బి.వి. రమణ హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడకం వలన మనిషి విచిత్ర ప్రవర్తన కలిగి ఉంటాడని, అతని ఎ సమయంలో ఏమి చేస్తాడో తెలియదు. అటువంటి వాటిని విద్యార్థి దశ నుండి దూరం చేయాలన్నారు. కొంతమంది తెలియని వారు వీటిని విద్యార్థులకు అలవాటు చేయడానికి ప్రేరేపిస్తుంటారు అలాంటి వారికి దూరంగా ఉండాలని సూచనలు ఇచ్చారు.అనంతరం మండల తహసిల్దార్ అమరేశ్వరీ మాట్లాడుతూ 1989 జూన్ 26 ఐక్య రాజ్య సమితి ఈ మాదక ద్రవ్యాలు నియంత్రణ చట్టం తీసుకొని వచ్చారు అని అన్నారు . ఈ మత్తు పదార్థాలు తీసుకోవడం వలన బానిసలు గా తయారు చేస్తుంది. ఈ స్కూల్ లోఉన్న పిల్లలకు దురలవాట్లు నేర్చుకోవడం వలన వారి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుంది. కనుక ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పిల్లల చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి అన్నారు. మాదక ద్రవ్యాల మనిషి ఎదుగుదలకు ఆటంకం కలిగిస్తుంది అని అన్నారు. శారీరిక, మానసిక ప్రశాంత ను దూరం చేస్తుంది అని తెలియజేశారు. అనంతరం మండల ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ర్యాలీ ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఆరవపల్లి పంచాయతీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధాకృష్ణ, ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి, ఎ పి ఓ , కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీదేవి, హెడ్ మాస్టర్, ఎ ఎస్ ఐ సుబ్బరాయుడు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సినిమా పాటల పోటీలను గాయకులు వినియోగించుకోవాలి

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:**రాజంపేట పట్టణంలో ఆదివారం సినిమా పాటల పోటీలు నిర్వహించడం జరుగుతున్నట్లు ఎస్ కళాంజలి, కార్యదర్శి విజయ్ కళ్యాణ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్లాసికల్ మ్యూజిక్, లలిత సంగీత, తెలుగు సినిమా పాటలు పోటీలను కళాంజలి సాంస్కృతిక సంస్థ నిర్వహిస్తున్నట్లు నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం 79వ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అమర గాయకులు ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రమణ్యం ఇతర సినీ గాయకులు గానం చేసిన పాటలు పాడవచ్చునని , మహిళలు సినీ గాయనీమనులు పాటలు పాడవచ్చు అన్నారు. కనీసం 25 మందికి పైగా పాల్గొనే సినిమా పాటలు పోటీలు అంశంలో నగదు బహుమతులను విజేతలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.




అంతేకాక ప్రతి అంశంలో ఐదు స్థానాల్లో విడివిడిగా పర్మినెంట్ షీల్డ్ తో పాటు విన్నర్ సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందన్నారు. ప్రథమ విజేతకు 3000 , ద్వితీయ విజేతకు 2000 , తృతీయ విజేతకు 1000 రూపాయలు, కన్సిలేషన్ స్థానాల్లో విజేతలకు 500 చొప్పున నగదును అందజేయడం జరుగుతుందన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే కళాకారులు ముందుగా 9490884300, 9966767733 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. కావున కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే నిర్మాణమే అందరి నినాదం కావాలి

– డ్రగ్స్ అంతం...మదనపల్లె విద్యార్థుల పంతం – ఎమ్మెల్యే జహా,సబ్ కలెక్టర్,డిఎస్పీలు పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే అందరి నినాదమని,డ్రగ్స్ ను అంతం చేసేందుకు విద్యార్థులు నడుం బిగించాలని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష పిలుపునిచ్చారు.బుధవారం మదనపల్లె పట్టణంలోని సీఎస్ఐ జేసీఎం కమ్యూనిటీ హాల్ నందు డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా,సబ్ కలెక్టర్ మేఘస్వరూప్,డిఎస్పీ మహేంద్రలు హాజరయ్యారు.డ్రగ్స్ ని అంతం చేసేందుకు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో మదనపల్లె పట్టణానికి చెందిన వివిధ కళాశాల నుంచి సుమారు 5,000 మందికి పైగా విద్యార్థులు,మెడికల్ ఆఫీసర్లు,వైద్య సిబ్బంది హాజరయ్యారు.ఈ సందర్భంగా డిఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ ఇటీవల కాలంలో డ్రగ్స్ మాఫియా రంగంలోకి దిగి మత్తుపదార్థాలను విక్రయించేందుకు వివిధ కోణాలను అవలంబిస్తోందన్నారు.అందులో ముఖ్యంగా విద్యార్థులను పావులుగా చేసుకుంటోందన్నారు.కొంతమంది డ్రగ్స్ సులభంగా లొంగిపోవడం జరుగుతోందని వివరించారు. దీనివల్ల డ్రగ్స్ సామ్రాజ్యం విస్తరిస్తూ పలువురిని బానిసలుగా మారుస్తోందన్నారు.దీనివల్ల ఎంతోమంది యువత కేసుల్లో ఇరుక్కుని,తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటూ,తల్లిదండ్రులకు కంటతడి తెప్పిస్తూ కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు.కాబట్టి డ్రగ్స్ ను నివారించేందుకు మనందరం నడుము కట్టాలని పిలుపునిచ్చారు.ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్ నివారించేందుకు నడుం బిగించాలన్నారు.అనంతరం సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్ మాట్లాడుతూ మత్తుపదార్థాల వల్ల జీవితాలు చిన్న భిన్నం అవుతున్నాయని,తద్వారా బంగారు భవిష్యత్తు ఉన్న యువత చీకటిలో మగ్గి పోవాల్సిన దుస్థితి నెలకొంటుందన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరూ డ్రగ్స్,గంజాయిని అంతమొందించాలని,2047 నాటికి విద్యార్థులు వికసిత్ భారత్ లో ముఖ్య భూమిక పోషించాలన్నారు.డ్రగ్స్ రహిత సమాజం,డ్రగ్స్ రహిత మదనపల్లె నిర్మాణంలో అధికారులు,ఉద్యోగులు,విద్యార్థులు,తల్లిదండ్రులు ప్రతిఒక్కరు భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ దేశం,రాష్ట్రం పటంలో మదనపల్లె అభివృద్ధి వైపు పరుగులు పెట్టాలంటే కేవలం విద్యార్థుల వల్లే సాధ్యమన్నారు.నేటి విద్యార్థులే రేపటి పౌరులు అన్న సూక్తి కరెక్టుగా మదనపల్లె విద్యార్థులకు సరిపోతుందన్నారు. మదనపల్లె విద్యార్థులు ఎంతో ప్రతిభావంతులని,ఏవిషయాన్నిఅయినాఅవలీలగా అవగాహన చేసుకుని,సమసమాజ నిర్మాణం కోసం ముందడుగు వేస్తారన్నారు. ప్రస్తుత డ్రగ్స్ రహిత మదనపల్లెను నిర్మించుకోవడంలో విద్యార్థులే కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.కొంతమంది మాఫియా విద్యార్థులనే లక్ష్యంగా చేసుకునేందుకు పావులు కదుపుతారని వారి మాఫియాలో పడకుండా చాకచక్యంగా వారిని చట్టానికి పట్టివ్వాలని సూచించారు.ఎక్కడైనా సరే డ్రగ్స్ సరఫరా జరుగుతున్నా, విక్రయాలు చేపడుతున్నా, డ్రగ్స్,గంజాయి వినియోగిస్తున్నట్లుతెలిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 7995699097 కానీ,మదనపల్లె డిఎస్పీ 9440796738 నెంబర్లకు కానీ వెంటనే సమాచారం అందించి డ్రగ్స్ ను పూర్తిగా అంతం చేసేందుకు సహకరించాలన్నారు.విద్యార్థులు విద్యపై ఏకాగ్రత సాధించి తమ లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.స్టేజిపైన ఉన్న వారందరూ మీ స్థానం నుంచి వచ్చిన వారమేనన్నారు. కావున ప్రతి విద్యార్థి స్ఫూర్తిదాయకంగా విద్యను అభ్యసించి ఉన్నత పదవులను అలంకరించి ఇలాంటి స్టేజీలపై కూర్చోవాలని తెలిపారు.ఈ సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతీ ఒక్కరి బాధ్యతగా ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం స్థానిక మిషన్ కాంపౌండ్ నుంచి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంపై ప్రజలను చైతన్యం చేసేందుకు అవగాహన ర్యాలీ చేపట్టగా ఎమ్మెల్యే,సబ్ కలెక్టర్,డిఎస్పీలు జెండా ఊపి ప్రారంభించారు. మిషన్ కాంపౌండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం,చిత్తూరు బస్టాండ్,టౌన్ బ్యాంక్ సర్కిల్,బెంగళూరు బస్టాండ్, ఆనిబిసెంట్ సర్కిల్ వరకు ర్యాలీ కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాజ్ మస్రూర్,తహసిల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి,పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ,ఎల్ఎంసి కాలేజ్ ప్రిన్సి పాల్,పాస్టర్ రెవరెండ్ అబ్రహామ్,టూ టౌన్ సీఐ రామచంద్ర, ఎస్.ఐలు, ఏఎన్ఎంలు,ఆశాలు,ఆర్.పిలు,అంగన్వాడీలు,మెప్మా సిబ్బంది,వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు వద్దు-జీవితం ముద్దు




**పీలేరు మేజర్‌న్యూస్ :** మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు అని ఎక్సైజ్ సిఐ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అలవాటు పడిన వారు తమ శరీరంపై నియంత్రణ, చేసే పనిపై ఏకాగ్రతను కోల్పోతున్నారు అని. అనారోగ్యం భారిన పడి ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు దూరం అవుతున్నారు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుం టోంది. నేడు మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కావడంతో పంచాయతీ ఆఫీస్ నుంచి క్రాస్ రోడ్డు వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ప్రధానంగా యువత మాదక ద్రవాలకు అలవాటు పడటం వల్ల వారి కుటుంబంతో పాటు సమాజానికి తీరని నష్టం వాటిల్లుతోంది. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం మాదక ద్రవ్యాల నియంత్రణకు కృషి చేస్తోంది. అయినా ఎంతో మంది యువతీ, యువకులు చెడు వ్యసనాలకు లోనవడం ఆందోళనకు గురిచేస్తోంది.అలాగే వివాహాలకు దూరమవుతున్నారు. ఈ మాదక ద్రవ్యాల వినియోగంతో నేరాల సంఖ్య పెరుగుతున్నట్లు పోలీసు శాఖ గుర్తించింది. వాటి వినియోగంతో కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తోంది.మాదక ద్రవ్యాల్లో నేచురల్ డ్రగ్, సింథటిక్ డ్రగ్ అనే రెండు రకాలున్నాయి. నేచురల్ డ్రగ్స్‌లో గంజాయి, హాష్ ఆయిల్, గంజా చాకొలెట్ వంటివి ఉన్నాయి. సింథటిక్ డ్రగ్స్‌లో అల్ప్రాజోలం, కొకైన్ హెరైన్, మత్తు టాబ్లెట్లు వంటివి వస్తాయి నేచురల్ డ్రగ్ అయిన గంజాయి వినియోగం పెరుగుతోంది. సింథటిక్ డ్రగ్స్‌లో ఒకటైన ఆల్ఫజోలంను కల్లు తయారీలో వినియోగిస్తున్నారు. కొకైన్, హెరైన్, మత్తు టాబ్లెట్ల వంటిమాదకద్రవ్యాల వినయోగం సమాజాన్ని మానసికంగా, ఆర్థికంగా నాశనం చేస్తుంది. మాదక ద్రవ్యాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత. డ్రగ్ ఫ్రీ సొసైటీ కోసం అందరూ కృషి చేయాలిఅని. దీనిపై ప్రజలు,యువత, విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గంజాయి విక్రయాల కట్టడికి మా వంతు ప్రయత్నాలు చేస్తున్నాంఅని. యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోరాదని, మాదకద్రవ్యాల వినియోగం, రవాణా చేస్తున్న సమాచారం తెలిస్తే ఈ నెంబర్ కు కాల్ చేసి9440902539 తెలుపగలరు అని సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు తహశీల్దార్ శివకుమార్, సిఐ యుగంధర్, ప్రభుత్వ ప్రధాన వైద్యాధికారి చంద్రశేఖర్, ఎంఈఓ పద్మావతి, ఇన్చార్జి కార్యదర్శి లతీఫ్ ఖాన్ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.





## బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజవర్గం వీరబల్లి మండలం బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీనాబ్యాంక్ వీరబల్లి, రాయచిటీ సీనియర్ మేనేజర్లు మనోహర్, సదాశివారెడ్డి పేర్కొన్నారు.గురువారంవారుమండల సమాఖ్య కార్యాలయం లో సిబ్బందితో మాట్లాడారు. ఆన్లైన్ ఎంసిపి సక్రమంగా చేయాలన్నారు. సభ్యులందరు తమ వ్యక్తిగత ఖాతాలతో ప్రధానమంత్రి జీవన జ్యోతి, సురక్షా భీమాసౌకర్యంపొందాలన్నారు. బయోమెట్రిక్ వేసిన సభ్యులకు మాత్రమే రుణాలు అందుతాయని, ప్రభుత్వం అందించే రాయాటీలు వర్తిస్తుందన్నారు.స్థానిక ఏపీయం ఖాదర్ వలి,రెండుబ్యాంకులఫీల్డ్అధికారులు శేసికుమార్,రామాదేవి,సీసీలు కృష్ణయ్య, సుధాకర్, నాగేంద్ర, విఓఏ ప్రభాకర్ పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఆర్ఎస్‌పిఎఫ్ జోనల్ అధ్యక్షుడు మల్లెం హేమంత్ కుమార్

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం చిట్వేల్ రోడ్డు లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన రాయలసీమ విద్యార్థి పరిరక్షణ సమితి జోనల్ అధ్యక్షుడు మల్లెం హేమంత్ కుమార్.స్థానికప్రభుత్వ బాలికల పాఠశాలలో మధ్యాహ్నభోజనవసతులుగురించి విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి. అసంపూర్ణంగాఉన్నభవనంగురించి, పిల్లలకు ఇవ్వవలసిన యూనిఫామ్ అదేవిధంగా పాఠ్య పుస్తకాలుపిల్లలషూస్,బ్యాగులుఅన్నీ సక్రమంగా ఇస్తున్నారా లేదా అనిపిల్లల్ని అడిగి తెలుసుకోవడంజరిగింది.. అదేవిధంగా పాఠశాల యొక్కమెయిన్‌గేట్‌నిరంతరంతెరిచి ఉండడం మంచిది కాదు అని ప్రిన్సిపాల్ రామయ్యని కోరారు, ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ భూతాన్ని తరమికొట్టండి

రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్‌యల్లటూరు శ్రీనివాస రాజు




**రాజంపేట ,మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణం అన్నమాచార్య యూనివర్సిటీ నందు అన్నమయ్య జిల్లా ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ వారి ఆద్వర్యంలో నేడు అంతర్జాతీయ మత్తుపదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదక ద్రవ్య వినియోగ వ్యతిరేక అవగాహన కార్యక్రమ సభ మరియు ర్యాలి నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు పాల్గొన్నారు,ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ యువకులు డ్రగ్స్ ను వదులుకొని వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలని, డ్రగ్స్ రహిత సమాజాన్ని నెల కోల్పాలని డ్రగ్స్ మీద ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసులకు పిర్యాదు చేయాలని, కన్నవాళ్లకు కడుపుకోతను మిగల్చవద్దని కోరారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ యాజమాన్యం, పోలీసు, రెవిన్యూ, అధికారులు మరియు ఉపాధ్యాయులు, ప్రముఖులు, రాజకీయ, సేవాసంఘ నాయకులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.






# మానవత సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని గోళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలనందు గురువారం మానవత ఆధ్వర్యంలో జి.రామచమద్రారెడ్డి సౌజన్యంతో 2024-25 సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ,విధ్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి హేమలత రూ.3 వేలు,ద్వితీయ సంజన రూ.2 వేలు,తృతీయ బహుమతి గీతాంజలి రూ.1500 మొత్తం రూ.6500 లను అందజేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహాన్ని ఇవ్వాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.భవిష్యత్తులో ఈ విద్యార్థులు మరింత చక్కగా అభ్యసించి రాష్ట్ర స్థాయిలో బి.కొత్తకోటమండలప్రతిష్టనుపెం చాలని, తద్వారా ఉన్నత శిఖరాలను అధిరో హించాలనిఆకాంక్షించారు.ఈకార్యక్రమలో హెచ్.ఎంశాంతకుమారి, సర్పంచ్ అమర నాథరెడ్డి, మానవత ప్రతినిధులు యన్. క్రిష్ణారెడ్డి,దాత రామచంద్రారెడ్డి,మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# పుల్లంపేటలో ఘనంగా సంవిధాన్ హత్య దివస్






**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** పుల్లంపేట మండల కేంద్రంలో ఘనంగా సంవిధాన్ హత్య దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పుల్లంపేటలో " సంవిధాన్ హత్యా దివస్ " సెమినార్‌లో ముఖ్య వక్తగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చంగల్ రాజు, పర్యావరణం , ఎమర్జెన్సీ డే జిల్లా కో కన్వీనర్ పులపత్తూరి రామసుబ్బారెడ్డి, మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన జిల్లా కో కన్వీనర్ తోట శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కంబాల శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు మనోహర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి పరమేష్, సీనియర్ నాయకులు పుల్లారెడ్డి, కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో ఎమర్జెన్సీ చీకటి అధ్యాయం: 25 జూన్ 1975లో ఈ రోజున, శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం దేశంపై ఎమర్జెన్సీ విధించింది, అప్పుడు భారతమాత బిడ్డలు బలంగా ప్రతిఘటించి హింసను భరించి ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు.ఇది వైఫల్యం, నిరాశ నుండి ఉత్పన్నమయ్యే అహం మరియు అణచివేత యొక్క దుర్మార్గపు చిహ్నం. ఈ రోజును మన చరిత్రలో ప్రజాస్వామ్యాన్నికి ఓ చీకటి రోజుగా గుర్తించడమైనది. ప్రజాస్వామ్యానికి అంకితమైన వ్యక్తులందరికీ నమస్కరిస్తున్నాము.ఈ ఘటనభావితరాలకుతెలుపుటకుపుల్లంపేటలోని ఎస్‌బివి డి జూనియర్ కళాశాలవద్దప్రిన్సిపల్ బాలాజీ రాజు సహకారంతో ఎమర్జెన్సీ వ్యతిరేక దినం కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా వక్తలు తమ ఉపన్యాసంలో మన దేశం యొక్క చరిత్రలో చీకటి అధ్యాయమైనటువంటిపత్రికల్నివార్తలురాయనీయకుండా,ప్రతిపక్షాలు మాట్లాడకుండా చేసినందున దానికి తగిన విధంగా తర్వాత 1977 ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిపోయిన విషయాన్ని తెలియజేశారు.

# వాసవి కళాశాల విద్యార్థినికి జాతీయ స్థాయి పరీక్ష జిపిఎటి -2025 లో 809 వ ర్యాంక్

**సిద్దవటం మేజర్ న్యూస్ :** వాసవి కళాశాల విద్యార్థినికి జాతీయ స్థాయి పరీక్ష జిపిఎటి - 2025 లో 809 వ ర్యాంక్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రదీప్ కుమార్‌తెలిపారు. మండలంలోని మాధవరం-1శివారులో ఉన్న వాసవి ఇన్‌స్టిట్యూట్ లో బుధవారం ప్రిన్సిపల్ మాట్లాడుతూ వాసవి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల విద్యార్థి పి. శ్వేత జాతీయ స్థాయి పరీక్ష జిపిఎటి -2025 నందు 809 సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ ర్యాంక్ సాధించడం వల్ల స్టైఫండ్‌తో పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సు యూనివర్సిటీలో పొందవచ్చునన్నారు.అలాగే ఫార్మసీ కంపెనీలలోమంచిఉద్యోగాలుపొంద వచ్చు నన్నారు.



అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రదీప్ కుమార్ ఎన్ఎస్ఎస్ అధికారి బి. జగదీష్‌బాబుఉపాధ్యాయులుర్యాంకు సాధించిన విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపారు.

# మాదకద్రవ్యాలకు విద్యార్థులు,యువత దూరంగా ఉండాలి

**- బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులచే అవగాహన ర్యాలీ**

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి ఆధ్వర్యంలో మత్తుపదార్థాలు మాదకద్రవ్యాలపైన అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసంగిస్తూ నేడు యువత మత్తుకు మాదకద్రవ్యాలకి బానిసలై సమాజాన్ని చిత్తు చేస్తున్నారని,దీనిబారి నుండి యువత జాగరుకతతో ఉండి వాటి బారినుండి తప్పించుకోవాలని హితువు పలికారు.ఈ సందర్భంగా కళాశాల సీనియర్ అధ్యాపకులు తాలంబేడు సాయి శంకర్ రెడ్డి ప్రసంగిస్తూ ఆధ్యాత్మికం ఉన్నచోట ఇలాంటి మారకద్రవ్యాలు గురించి ప్రస్తావన ఉండదన్నారు.విద్యార్థులు యోగా,ధ్యానం వంటివి అలవర్చుకుంటే ఇలాంటి సామాజిక రుగ్మతల నుండి బయటపడచ్చని తెలియజేశారు.కళాశాల అధ్యాపకురాలు శివపార్వతి దేవి ప్రసంగిస్తూ నేటి యువత రేపటి భారత భవిత అని యువత మారకద్రవ్యాల భారీ నుండి దూరంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్ప రెడ్డి ప్రసంగిస్తూ నేడు




సమాజాన్ని పట్టిపీడిస్తున్నటువంటి రుగ్మతలల్లో మాదకద్రవ్యాలు ఒకటి.ఇలాంటి మాదక ద్రవ్యాలు గురించి విద్యార్థులు కనీస అవగాహన కలిగి ఉండి వాటి గురించి వచ్చే అనర్థాలు గురించి తెలుసుకోవాలన్నారు.అదే విధంగా యువతి,యువకులు సామాజిక బాధ్యత వ్యవహరించి ఈ మాదకద్రవ్యాల బారి నుండి యువతని,ప్రజలని అందరినీ సంరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి,ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు,అధ్యాపకులుఆఫీసుసిబ్బంది పాల్గొని చివరిగా మారకద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పట్టణములో ర్యాలీని నిర్వహించారు.

# క్రీడా మైదానం అభివృద్ధికి సహకరించండి

ఎంపికి వినతి పత్రం ఇచ్చిన యూత్

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం నాగిరెడ్డి పల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లాపరిషత్ క్రీడా మైదానం నందు వసతుల కొరతపై మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో, యం.పి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి దృష్టికి తీసు కువెళ్లిన ఆరవపల్లె గ్రౌండ్ యూత్,శాలువతో సన్మానించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఎన్నో రోజులుగా జిల్లా పరిషత్ గ్రౌండ్ పరిసర ప్రాంతంలో బాలికల డ్రెస్ చేంజింగ్ రూమ్ విషయం, బలహీన పడిన ప్రహరీ గోడ విషయంగా చాలాసార్లు ప్రజాప్రతి నిధులకు అధికారులకు విన్నవించినట్లు సదరు వార్తలు పత్రిక ముఖంగా ప్రచురించబడినట్లు అయిన ఫలితం లేదని రాజ్యసభ సభ్యుల జోక్యంతో శాశ్వత పరిష్కారానికి కృషి చేయగల వారిని విన్నవించుకున్నట్లు అరవపల్లి క్రికెట్ లీగ్ టీం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వవార్డు నెంబర్ అరుణ్ యాదవ్, హరి ప్రసాద్, హర్ష వర్ధన్, శాంత కుమార్, మహమ్మద్ ఫరూక్, కనకయ్య,జస్వంత్, ప్రవీణ్, వహాబ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు..



## మొహర్రం వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరి : సీఐ లక్ష్మన్న



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** మొహర్రం వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని సీఐ లక్ష్మన్న ములకలచెరువు సర్కిల్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూసర్కిల్‌వ్యాప్తంగా గ్రామాల్లో మొహర్రం పండుగను నిర్వహించాలనుకునేవారు ముందుగాపోలీసులనుండిఅనుమతితప్ప నిసరిగా తీసుకోవాలని తెలిపారు. ఎటువంటి అనుమతి లేకుండా వేడుకలు నిర్వహించిన, సమస్యలు వచ్చిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జాతీయ స్థాయి పరీక్ష జీప్యాట్‌లో అర్హత సాధించిన కోడూరు విద్యార్థి



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మండలం నరసరంపేటకు చెందిన పిడుగు మైఖేల్ బాబు కుమారుడు పిడుగు కార్తీక్ కుమార్ ఫార్మసీ రంగంలో అద్భుత ప్రతిభను చాటాడు. పిడుగుకార్తీక్‌కుమార్‌కడపలోనివాసవి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో బి.ఫార్మసీ పూర్తి చేసి, తన లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేశాడు. ఆ కృషి ఫలితంగా, మాస్టర్స్ ఇన్ ఫార్మసీ కోర్సులో ప్రవేశానికి జాతీయస్థాయిలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక పరీక్ష జీప్యాట్‌లో అర్హత సాధించాడు. తన విజయం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు, గ్రామస్థులుసంతోషాన్ని వ్యక్తం చేశారు

## విజ్ డమ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రపంచం మత్తు పదార్థాల నిర్మూలన దినోత్సవం ర్యాలీ



**రైల్వేకోడూర్ మేజర్‌న్యూస్ :** ప్రపంచ మత్తు పదార్థాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక రైల్వేకోడూరు నందలి విజ్ డమ్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులతోర్యాలీనిర్వహించి మత్తుపదార్థాలువాడటంవల్లకలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి విజ్ డమ్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్.టి .ప్రదీప్ అధ్యక్షత వహించి పిల్లలకు మత్తుపదా ర్థాల వల్ల కలిగే నష్టాలను వివ రించి వాటికి దూరంగా ఉండి,మంచి నడవడికతో అభి వృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజ్ డమ్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. టి.ప్రదీప్ , అకడమిక్ డైరెక్టర్ టి.మదన్ మోహన్ , ప్రిన్సిపాల్ ప్రియాంక ,అకాడమీకి ఇంచార్జ్ ముఖేష్ , మరియు పాఠశాల ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని ప్రపంచ మత్తు పదార్థాల నిర్మూలన దినోత్సవ ర్యాలీ నీ విజయవంతం చేయడం జరిగినది.

## ఆటో యూనియన్ నాయకుడు వివాహ వేడుకలు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరులోని న్యూ కృష్ణానగర్‌లో ఆటోయూనియన్‌నాయకులుకొప్పల శంకరయ్య ఆయన సతీమణి వివాహ వేడుకలను అత్యంత వైభవోపేతంగా వారి పిల్లలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీధిలోనివారందరికీ ,గ్రామస్తులను అందరినీ పిలిపించి భారీ కేకును కట్ చేసి వారికి పంచిపెట్టారు. ముఖ్యంగా కొప్పల శంకరయ్య కరోనా సమయంలో నిత్యావసర సరుకులు కూరగాయలు ఆహారాన్ని తయారు చేయించి సమాజసేవలోచురుకుగాపాల్గొన్నారు. కార్మికుల కోసం ఏర్పాటు అయినా ఆటోనగర్ కోసం నిరంతరం శ్రమించి మంచి కార్మిక నాయకుడుగా కొప్పల శం కరయ్య గుర్తింపు తెచ్చుకున్ననాయకుడుగాఎదిగారు. అనంతరంవారి చిన్నారులు పెళ్లిరోజు సందర్భంగా పెళ్లినాటిఫోటోలనుబహుమతిగా తల్లిదండ్రులకు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మాదకద్రవ్యాలతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రమాదం

– మదనపల్లి రూరల్ సీఐ సత్యనారాయణ వెల్లడి – విశ్వం కళాశాలలో అవగాహన సదస్సు






**కురబలకోట,మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాలు వద్దు,ఆరోగ్యమే ముద్దు అని మదనపల్లి రూరల్ సీఐ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల వినియోగ వ్యతిరేక సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి రూరల్ సీఐ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరు కాగా ముదివేడు ఎస్.ఐ.దిలీప్ కుమార్,కురబలకోట ఎంపీడీవో గంగయ్య,తహసిల్దార్ ధనంజయలు,ఆర్.ఐ శేషాద్రి రావు,వీఆర్వో రవీంద్ర,కానిస్టేబుల్ శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం అనేక అనర్థాలకు దారితీస్తుందని,అందువలన విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వాడకం మానసిక శారీరక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని,తమ జీవితాన్ని నాశనం చేస్తుందని,అందువల్ల విద్యార్థులు వాటి వినియోగానికి దూరంగా ఉండాలనిఉద్బోధించారు. అనంతరంమాదకద్రవ్యాలువద్దు – ఆరోగ్యమేముద్దుఅంటూనినాదాలుచేస్తూకళాశాలవిద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులువిద్యార్థులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ బానిసత్వం నుంచి బయటపడండి: సీఐ రాజా




**రాజంపేట, మేజర్ న్యూస్:** డ్రగ్స్, గంజాయి బానిసత్వం నుంచి బయటపడదామని రాజంపేట పోలీసుల ఆధ్వర్యంలో గురువారం ర్యాలీనిర్వహించారు. అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈ ర్యాలీని పట్టణ సిఐ రాజా ప్రారంభించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగంవల్లకలిగేదుష్ప్రభావాలపైప్రజల్లో,ముఖ్యంగా యువతలో అవగాహనకల్పించడానికిఈకార్యక్రమం చేపట్టామన్నారు. ఈ ర్యాలీలో అర్బన్ ఎస్ఐ, పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు వితరణ





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.రామ్మోహన,అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు కె.రామ్మోహనల ఆధ్వర్యంలో రాష్ట్ర గ్రామీణ సాక్షరత ట్రస్టు ద్వారా మల్లూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాలలో ఉన్న బడిపిల్లలకు బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మదనపల్లి మండలంలో కోళ్లబైలు వెంకటేశ్వరపురం, అనప గుట్ట మునిసిపల్ స్కూల్,వాల్మీకి నగర్ స్కూల్, ఇందిరమ్మ కాలనీ, మదనపల్లి మాయాబజారులో వివేకానంద మునిసిపల్ స్కూల్ మరియు కరబలకోట మండలం చేనేత నగర్ గురుకుల పాఠశాల నందు పిల్లలకు బాగ్స్‌పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడి ఎస్ సిడిపీఓ వై.నాగవేణి, సూపర్వైజర్ శ్వేత, ముస్తూరు రామమోహన, గుంపు వెంకటేష్,కదిరి రామ్మోహన, సి.రామకృష్ణ, కె.శ్రీనివాసులు రెడ్డి,బి.జయరామ,చేనేత కార్మికులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్తును వదిలేయండి, భవిష్యత్తును కాపాడుకోండి

తహసిల్దార్ అమర్నాథ్




**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** సమాజంలో ఉన్న పౌరులు మత్తు జోలికి వెళ్లకుండా భవిష్యత్తునే ముద్దుగా ఉండాలన్న మాటలను రైల్వే కోడూరు తహసిల్దార్ అమర్నాథ్ అన్నారు. గురువారం డ్రగ్స్, మత్తు పానీయాలకు వ్యతిరేకంగా పట్టణంలో తహసిల్దార్ కార్యాలయమునుండిబస్టాండుకూడలివరకుభారీ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమానికి షిరిడి సాయి జూనియర్ కళాశాల, ఎస్వి జూనియర్ కళాశాల పట్టణానికి చెందిన పలు పాఠశాలలకు చెందిన వందలాదిమంది విద్యార్థులతో పాటు వెలుగు,ఐసిడిఎస్, సిబ్బందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు మత్తుపై యువత అప్రమత్తంగా ఉండాలని మత్తు పానీయాలకు మరింత దూరంగా ఉండాలని ఆయన సూచించారు ఇటీవల కాలంలో గంజాయి,కొకైన్, మత్తుపదార్థాలు తీసుకొనుట వలన పలు అనర్థాలకు గురి అవుతున్నారని వీటిపై ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని వీటికి యువత సుదూరంగా ఉండాలని కోరారు .రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు మత్తు పదార్థాలు సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యంగా బాధ్యత గల విద్యార్థులు ,యువత వీటిని వ్యతిరేకించి సమాజంలో మంచి మార్గాన్ని ఎంచుకొని తల్లిదండ్రులకు, పాఠశాలలు,కళాశాలలకు మంచి పేరు తీసుకురావాలని తాసిల్దార్ అమర్నాథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగార్జున,వెలుగు ఏసీ మల్లికార్జున రాజు, ఏపీఎం వసుంధర, ఐసిడిఎస్, సిడిపిఓ, ఆర్ఐ లక్ష్మీదేవి,టిడిపి నాయకులు పోతురాజు నవీన్, హేమరాజ్, ఉంగరాల బ్రదర్స్,వీఆర్వోలు అరవ వెంకటయ్య,దర్బార్ భాష,ఈశ్వరయ్య, స్థానిక సీఐ హేమ సుందర్రావు,ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మిద్దాం



– బి కొత్తకోటలో ప్రభుత్వ  శాఖల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్** : అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వి నియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని బి.కొత్తకోట మండలం చైతన్య పాఠశాల నందు మండలంలోని అన్ని శాఖల అధికారులు,అంగన్వాడి,ఉన్నత పాఠశాల విద్యార్థులు,ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు,సుంకు జూనియర్ కళాశాల విద్యార్థులు, సమగ్రశిక్ష,ఆశా వర్కర్లు,విద్యార్థులు పంచాయతీరాజ్, రెవిన్యూ,పోలీస్ శాఖ,ఎక్సైజ్ శాఖ,పురపాలక శాఖ గ్రామ/వార్డు సచివాలయ సిబ్బందిసమావేశం నిర్వహించి మాదికద్రవేయుల వినియోగం వలన వచ్చేటువంటి అనారోగ్య సమస్యలు,ఆర్థిక సమస్యలు గురించి సమాజంలో వాటి వలన కలిగే దుష్ఫలితాలను గురించి తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని మండలపరిషత్ అభివృద్ధి అధికారి తెలియజేశారు.అనంతరం మాదక ద్రవ్యాలనియంత్రణకు ప్రతిజ్ఞ చేయించారు.బి.కొత్తకోట పురవీధుల గుండార్యాలీ నిర్వహించారు. దాదాపు 2000 మంది ప్రజలు,అధికారులు,విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.ప్లకార్డులు చేతబట్టి మాదకద్రవేయులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.డ్రగ్స్ గురించిఏదేని సమాచారంఉంటేఫోన్ నంబర్ 1972కుఫోన్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ జీ.వి.పల్లవి,మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్,ఏపిఓ ఆనంద్,ఐసీడీఎస్ సూపర్వైజర్ భాగ్యమ్మ,ఆరోగ్య సిబ్బంది,పోలీసు శాఖా అందరు పాల్గొన్నారు.



# యువత మత్తు సమాజానికి విపత్తు

మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి – ఎంపీడీవో రామచంద్ర, ఎస్ ఐ భక్తవత్సలం

**సంబేపల్లి మేజర్ న్యూస్:** విద్యార్థులు యువత, మత్తు పదార్థాలకు బానిస అయితే యావత్ సమాజానికి విపత్తు కలుగుతుందని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎంపీడీవో రామచంద్ర, ఎస్సై భక్తవత్సలం తెలిపారు.గురువారం అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సంబేపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నుండి వడ్లపల్లి రోడ్డు వరకు జాతీయ రహదారిపై విద్యార్థులు వెలుగు మహిళలు అంగన్వాడీ కార్యకర్తల ఆశా వర్కర్లు తో ర్యాలీ నిర్వహించి హై స్కూల్ ఎదురుగా మానవ హారంగా ఏర్పడి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వలన యువత భవిష్యత్ నాశనం అవుతుందన్నారు.





జీవితాలను నాశనం చేసే మత్తు పదార్థాలకు  దూరంగా ఉండాలని మత్తులో జగత్తు జీవితం చిత్తు అవుతుందన్నారు. విద్యార్థులు డ్రగ్స్ తలరించడం వల్ల జీవితాన్ని కోల్పోయిన వారు అవుతారన్నారు. మత్తు వద్దు ఆరోగ్యం ముద్దు, యువత మత్తు సమాజానికి విపత్తు, డ్రగ్స్ వద్దు ఫ్యామిలీ ముద్దు, డ్రగ్స్ సరదా కాదు మరణ శాసనం అనే నినాదాలతోర్యాలీగావెళ్లారు.కొకైన్, గంజాయి, డ్రగ్స్,సిగరెట్లు తదితర మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రయోజనాల గురించి గ్రామీణ ప్రాంతాలలోఅవగాహనకల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, పిఈటి అమరనాథరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవాకార్యక్రమాలకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలి

– కూరపర్తి ఆశ్రమ నిర్వాహకులు పద్మనాభ రెడ్డి పిలుపు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : పట్టణంలోని వైఎస్సార్ కాలనీకి చెందిన పేరంపల్లి రామాంజులు,విజయల కుమార్తె చిన్నారి పేరంపల్లి గ్రీష్మ శ్రీ జన్మదిన వేడుకలు గురువారం బసినికొండ వద్ద గల కూరపర్తి సాయి చైతన్య స్రవంతి ఎడ్యుకేషనల్ సర్వీస్ సొసైటీ విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కూరపర్తి ఆశ్రమ వ్యవస్థాపకులు పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకు ఉన్నదాంట్లో ఎంతోకొంత సమాజ సేవకు వినియోగించాలన్నారు.డ్రైవరుగా విధులు నిర్వహిస్తున్న రామాంజులు తన కుమార్తె పుట్టినరోజును మా ఆశ్రమ చిన్నారుల సమక్షంలో జరుపుకోవడం అభినందనీ యమన్నారు.చిన్నారి గ్రీష్మ శ్రీ ఉన్నత విద్యలను అభ్యసించి,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా చిన్నారి గ్రీష్మ శ్రీ తండ్రి రామాంజులు మాట్లాడుతూ కూరపర్తి ఆశ్రమంలో విద్యార్థులకు అద్భుత వసతులు కల్పించి



వారి ఆలనాపాలన చూస్తున్న పద్మనాభరెడ్డి సేవలు ప్రశంసనీ యమని కొనియాడారు.ప్రస్తుత పరిస్థితుల్లో పుట్టినరోజు వేడుకలను ప్రతి ఒక్కరూ నిరాడంబరంగా జరుపుకొని సమాజసేవకు పునరం కితం కావాలని ఆయన పిలుపుచ్చారు.అనంతరం విద్యార్థులకు రుచికరమైన అల్పాహారం వడ్డించారు.ఈ కార్యక్రమంలో గ్రీష్మ శ్రీ చిన్నాన్న, పిన్నమ్మలు రమేష్,హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఏకిలపల్లె  సుబ్బారెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని చిట్లూరుగ్రామంఏకిలపల్లెకుచెందిన సుబ్బారెడ్డినివై ఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు. గురువారం ఏకిలపల్లె లో వారి నివాసానికి శ్రీకాంత్ రెడ్డి వెళ్లిసుబ్బారెడ్డినిపరామర్శించిఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు యువత అధ్యక్షులుగా ఎన్నికైన నల్లారి రియాజ్



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులుగా ముచ్చటగా మూడో సారి నల్లారి రియాజ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లారి కుటుంబానికి సన్నిహితుడిగా ఉంటూ ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటూ మంచి గుర్తింపు పొంది గొప్ప సేవలు అందిస్తున్న నన్ను ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మూడోసారి తెలుగు యువత మండల అధ్యక్షులుగా ప్రకటించడం హర్షణీయమని అన్నారు.పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు గట్టిగా నిలబడి అధికార పార్టీకి ఎదురొడ్డి నిలిచిన కార్యకర్తలనుగుర్తించి, తన సేవలను దృష్టిలో ఉంచుకొని తన పైన నమ్మకంతో అధికార పార్టీలోబాధ్యతగలపదవినిఇవ్వడంతో ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో ముందు చూపుతో యువతను ముందుకు నడిపిస్తూ మరిన్నికార్యక్రమాలుచేపడుతూపార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# రెడ్డివారి పల్లి సత్యనారాయణపురం కాలనీలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని రెడ్డివారి పల్లి సత్యనారాయణపురం కాలనీలో శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా గంధం చిరంజీవి, వడ్డే శంకర్, మంగళ వీరన్న, గుంటూరు ప్రజాపతి ఈశ్వరయ్య,జీవా, ఖాదర్ భాషా,శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం ప్రారంభమైన జాతర శుక్రవారం అమ్మవారి నిమజ్జనంతో ముగుస్తుందని నిర్వాహకులు తెలియజేశారు. గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ పేరిట రెడ్డివారి పల్లి పంచాయతీలో సుమారు 2000 పైగా ఇల్లు నిర్మించడం జరిగింది. నిర్మించిన నాటి నుండి మొదటిసారిగా కాలనీ వాసులంతా ఐకమత్యంగాఉంటూప్రజలందరూ సంపూర్ణమైన ఆరోగ్యం ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటూ గంగమ్మ తల్లి జాతర నిర్వహించడంజరిగిందన్నారు. కాలనీలోని ప్రజలంతా తమ శక్తి మేర అమ్మవారికి కానుకలు సమర్పించి జాతరను దిగ్విజయం చేయడంలో సహాయసహకారాలుఅందించాల నివారం దరికీఆలయకమిటీతరపునధన్యవాదాలు తెలుపుతున్నామని నిర్వాహకులు తెలియజేశారు.



## మత్తుకు బానిసలు కావద్దు...మత్తు వదలండి...మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోండి



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మత్తు పదార్థాల వలన కలిగే నష్టాల గురించి అవగాహన అవసరమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుధాకర రెడ్డి పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన సుండుపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఎం కె ఆర్ జూనియర్ కళాశాల ల నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులు, ఆశా,ఆరోగ్య, అంగన్‌వాడి కార్యకర్తలు,వెలుగు మహిళల తో కలిసి మాస్ ర్యాలీ నిర్వహించి మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుధాకర రెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వలన భవిష్యత్ అంధకారంగా మారుతుందన్నారు. జీవితాలనునాశనంచేసేమత్తుపదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. వివిధ రకాల మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రయోజనాల గురించి గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించాలనిఎంపీడీఓసుధాకరరెడ్డి ర్యాలికి హాజరయిన ఉద్యోగులు,ఉపాధ్యాయులకు తెలిపారు. ప్రతిజ్ఞ: మానవహారం లో మత్తు పదా ర్థాల వినియోగం,అక్రమ రవాణాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.ఇందులోఈకార్యక్రమంలోమండల ప్రత్యేక అధికారిసురేష్,విద్యాశాఖఅధికారి రవీంద్ర నాయక్, ప్రభుత్వ ,ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు,సుండుపల్లెఉన్నతపాఠశాలస్పోర్ట్ విద్యార్థులు,ఏఎస్ఐలుఅయూబ్‌ఖాన్,సంజీవ రాయుడు, పోలీసులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాందేవ్ బాబాకి ఘనస్వాగతం పలికిన డాక్టర్ ఎన్.సేతు,బిజెపి నాయకులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్ పర్యటన నిమిత్తం విచ్చేసిన జాతీయ యోగ గురువు రాందేవ్ బాబాను గురువారం మదనపల్లి పట్టణం,బిటి కళాశాల గ్రౌండ్ హెలిప్యాడ్ వద్ద విజయభారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు,బిజెపి మదనపల్లి అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిల్లస్వామి నాయక్, రూరల్ మండల-1 అధ్యక్షుడు తరిగొండ వెంకటరమణారెడ్డి,బండి ఆనంద్, మఠం కిరణ్ కుమార్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిఘనస్వాగతంపలికారు.ఈసందర్భంగాడాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ యోగాను భారతదేశమంతా వ్యాప్తి చేయడంలో రాందేవ్ బాబా కృషి అమోఘమన్నారు.అంతేకాకుండాపతంజలిసంస్థద్వారానాణ్యమైన వస్తువులను తయారు చేసి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నారన్నారు. యోగ ప్రాముఖ్యతనుప్రపంచానికిచాటడంలోఆయనక్రియాశీలకపాత్ర పోషించడం ,ఆయన ప్రసంగాలు మానవ జీవన శైలికి ఎంతో దోహదపడతా యని కొనియాడారు.అటువంటి గొప్ప వ్యక్తిని కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆశ, స్వాస యువతే

జగన్ పాలనలో యువతకు పెద్దపీట వేశారు - వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ని కలసిన చిట్లూరు గ్రామ యువత



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆశ, స్వాస యువతేనని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం రామాపురం మండలం సుద్దమల్ల గ్రామ యర్రమరెడ్డి గారిపల్లెలోని నివాసంలో శ్రీకాంత్ రెడ్డి ని రామాపురం మండల చిట్లూరు గ్రామ యువత పెద్ద సంఖ్యలో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తోడుగా వుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజక వర్గంలో శ్రీకాంత్ రెడ్డి చేసిన అభివృద్ధిని యువత గుర్తుకు చేసుకున్నారు. కూటమిప్రభుత్వపాలనలోయువతకు జరుగుతున్న అన్యాయంపైన చర్చించారు.ఎన్నికలసమయంలోకూటమి పార్టీల నేతలు ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు, నెలకు రూ 3 వేలు నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పి పబ్బంగడుపుకుని అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ యువతను మోసగిస్తు న్నారని శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే వైఎస్ఆర్ సిపి ఆధ్వర్యంలో ఇటీవలనే యువత పోరును చేపట్టి యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ చేపట్టిన నిరసన కార్యక్రమం విజయవంతం అయిందని , యువతకు ఎల్లవేళలా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తోడుగా ఉంటుందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామాంజులు, మాజీ సర్పంచ్ మురళీ మోహన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి హరినాథరెడ్డి, వైఎస్ఆర్ సిపి పంచాయతీ రాజ్ విభాగపు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గాలివీటి ప్రవీణ్ కుమార్ రెడ్డి,నాయకులు ఆదిరెడ్డి, సగినాల శివశంకర్ , యూత్ లీడర్ అయోధ్యాపురం పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం ఆరోగ్యవంతంగా జీవిద్దాం

**రామాపురం మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం ఆరోగ్యవంతంగా జీవిద్దామని మండల అధికారులు తాసిల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీడీవో జాషువా ఎంఈఓ రామకృష్ణుడు ఎంఈఓ2 జయచంద్ర మండల వైద్యాధికారి వినోద్ కుమార్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకట సుధాకర్ రెడ్డిలు పేర్కొన్నారు అంతర్జాతీయ మత్తు పదార్థాలవినియోగవ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నుండి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీగా వెళ్లి మూడు రోడ్లకూ డలిలో మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మత్తు పదార్థాలకు వాడకంవల్ల కలిగే అనర్థాలు ఆరోగ్య ఆర్థిక సమస్యలు సమాజంలో వారి పట్ల కలిగే చిన్న చూపు తదితరఅంశాలపై అధికారులు విశితీకరించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు హుస్సేనమ్మ సుజాత ఉపాధిహామీ ఏపీఓ పెంచలయ్య టిఏ లు వెలుగు ఏపిఎం దేవయాని వెలుగు సిసిలు ఉపాధి వెలుగు సిబ్బంది స్థానిక మోడల్ స్కూల్ వెంకటేశ్వర స్కూల్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# మత్తు పదార్థాలు యువత భవిష్యత్తుకు అవరోధం

- సత్ప్రవర్తన కలిగిన యువతే దేశానికి సంపద - మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల్ రాజు





**వీరబల్లి ,మేజర్‌న్యూస్ :** మత్తు పదార్థాలు యువత భవిష్యత్తుకు అవరోధంగా మారతాయని మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు. ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం వీరబల్లి ఉన్నత పాఠశాలలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం హై స్కూల్ నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లారు .బస్టాండ్ లో విద్యార్థులతోమానవహారం ఏర్పాటు చేశారు .మాదకద్రవ్యాల కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు మాట్లాడుతూ సత్ప్రవర్తన కలిగినయువతేదేశానికిసంపదనిఆయన తెలియజేశారు. మాదకద్రవ్యాల ను అదుపు చేయడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మత్తు పదార్థాల వినియోగం అదుపు తప్పితే దేశానికే ప్రమాదమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఖాజాబీ, ఎంపీడీవో జవహర్ బాబు, ఎస్సై నరసింహారెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అజంతుల్లా, ఎంఈఓ కృష్ణయ్య , హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రెడ్డయ్య , సర్పంచ్ నాగార్జునాచారి, మాజీ సర్పంచ్ మల్లికార్జున, జిల్లా కార్యదర్శి నేతి రమేష్ బాబు,వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, జూనియర్ కళాశాల ,ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలకేంద్రంలో అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా తంబళ్లపల్లి టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లిజయచంద్రరెడ్డి మొదట వెలుగు కార్యాలయంలో విద్యార్థులు మరియు ఆశావర్కర్లతో సమావేశంనిర్వహించి,డ్రగ్స్‌నివారణగురించి వివరించారు. అనంతరం ఇంచార్జ్ దాసరిపల్లి జయ చంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యా లయం నుండి పీటీయం రోడ్డు మూడు రోడ్లు కూడలి వరకు మత్తు పదార్థాల నివారణకుఅవగాహనకల్పిస్తూ దాసరిపల్లి జయచంద్రరెడ్డి విద్యార్థులతో కలిసి మానవ హారంగా నిలబడి ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో తాసిల్దార్ ప్రదీప్,ఎంపీడీవో హరి నారాయణ, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులుపాల్గొన్నారు.



## శ్రీ సాయి విద్యాసంస్థల అధినేతను వరించిన సీఎస్ఐ పురస్కారం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** శ్రీ సాయి విద్యాసంస్థల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కే.పీ.వి సుబ్బయ్య 2024-25 సంవత్సరానికి ప్రతిష్ఠాత్మక ఇన్‌స్టిట్యూట్ ఇన్నోవేటివ్ రీసెర్చ్ అవార్డుకి ఎంపిక అయ్యారని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా రాయచోటి పట్టణంలో శ్రీ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాల, జూనియర్ కాలేజ్ మరియు ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి, వేలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత సేవల కోసం ఈ గుర్తింపు లభించిందని తెలిపారు.ఇక ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు దేశ విదేశాలలో ప్రభుత్వ, ప్రైవేట్, సాఫ్ట్‌వేర్, వ్యాపార రంగాల్లో రాణిస్తూ ఉన్నత స్థానాల్లో ఉన్నారని వెల్లడించారు. సాంకేతిక విద్యా రంగంలో ఆయన చేసిన విశిష్ట కృషిని గుర్తించిన కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు కే.పీ.వి సుబ్బయ్యకి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# తండ్రి మందలింపుతోనే సృజన ఆత్మహత్య



### నిజ నిర్ధారణ కమిటీ వెల్లడి - సృజన ఆత్మహత్యకు కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్:** రాయచోటి మండలం మిట్టవాళ్ళపల్లికి చెందిన మైనర్ బాలిక చంద్రగిరి సృజన(15)ను ఫోన్లలో మాట్లాడవద్దని ఆమె తండ్రి మందలించి నందువలనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు నిజ నిర్ధారణ కమిటీ విచారణలో వెల్లడైందని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజనేయులు పేర్కొన్నారు. ఈనెల 11న మైనర్ బాలిక సృజన తన స్వగృహంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనపై నిజ నిర్ధారణ కమిటీ టి.ఈశ్వర్ ఎస్.రామాంజనేయులు టి. రమేష్, వి.శ్రీనివాసులు, వై.గిరిబాబు యాదవ్ నిజ నిర్ధారణ కమిటీగా ఏర్పడి మైనర్ బాలిక స్వగ్రామాన్ని సందర్శించి తల్లిదండ్రులను గ్రామస్తులను పోలీసులను విచారించి వాస్తవాలు సేకరించినట్లు వారు తెలిపారు. విచారణ అనంతరం నిజనిర్ధారణ కమిటీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ మైనర్ బాలిక సృజన ప్రతిరోజు రాత్రి వేళల్లో తన తల్లిదండ్రుల ఫోన్ల ద్వారా గంటలకు కొద్ది మాట్లాడటాన్నిఆమెతల్లిదండ్రులుఅనేకదపాలు వారించి నప్పటికీ మైనర్ బాలిక ఫోన్లలో మాట్లాడడం ఆపనందున 20 రోజుల క్రితం సృజన తండ్రి ఆమెను తిట్టి కొట్టినట్లు కమిటీ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఆ సం దర్భంగా సృజన వాస్మాయిల్ తాగి ఉరి వేసు కోవ డానికి ప్రయత్నించినట్లు తమ విచారణలో తేలింద న్నారు. అంతకు మునుపు కూడా ఉరివేసుకుంటానని సృజనబెదిరించినట్లు కమిటీ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈనెల 11న కూడా తన స్వగృహం లోకి సృజన వెళ్లి ఆత్మహత్య చేసుకుంటానని ఇంట్లోకి వెళ్లి గడి పెట్టుకున్నప్పుడు గత సంఘటనలను దృష్టిలో పెట్టుకుని ఆమె తల్లి పరమేశ్వరి, సమీప బంధువు రజిత సృజనను ఎగతాళిగా మాట్లాడుతూఎన్నాళ్లుబెదిరిస్తావుమమ్మల్నిఉరి వేసుకోవడానికి తాడు తెచ్చి ఇవ్వమంటావా తాగి చావడానికి వాస్మైల్ తెచ్చివ్వ మంటావా అని వ్యంగ్యంగా మాట్లాడంతో మనస్థాపానికి గురై 15 నిమిషాల్లోనే ఇంట్లో గడియ పెట్టుకుని సృజన నిజంగానే ఉరివేసు కున్నది. దీనికి తోడు సృజన తండ్రి చంద్రగిరి ఉత్తయ్య మరొక మహిళతో సన్నిహితంగా ఉండటం ఆమె ఇంటి వద్ద ఎక్కువ సమయంగడపడం వలన తరచుగా చంద్రగిరి ఉత్తయ్య తోఆయన భార్యపరమేశ్వరి మృతురాలు సృజన నిత్యము గొడవలుపడుతూఉండేవారని తమ విచారణలో తేలిందని అన్నారు. సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉన్న జెడిపిటి తారకరత్న( 23) ను, వికలాంగుడు వెంకటస్వామిని, మనీ అనే మరో మహిళను సృజన ఆత్మహత్య కేసులో అక్రమంగా ఇరికించినట్లు తమ విచారణలో తేలింది అన్నారు. మైనర్ బాలిక సృజన కు, జెడిపిటి తారకరత్న వరుసకు సోదరుడైనప్పటికీ వారిద్దరి మధ్య ప్రేమ కథను సృష్టించి సృజన ఆత్మహత్య కు కారణమని వారిని జైలు పాలు చేశారని తెలిపారు. ఆ సంఘటన జరిగిన రోజున తారకనాథ్ ఊర్లో లేకపోయినప్పటికీ సృజన ఆత్మహత్య కేసులో తారకనాథ మొదటి ముద్దాయిగా చేర్చారన్నారు. పోలీసులు నమోదు చేసిన కేసులో ఆరోపించినట్లుగా సృజన ఆత్మహత్యకు తారకనాథ కానీ వికలాంగుడు వెంకట స్వామి గాని, రేపన మణి కాదని నిజ నిర్ధారణ కమిటీ అభిప్రాయపడింది.సృజన ఆత్మహత్య కేసును పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని నిజనిర్ధారణ కమిటీ డిమాండ్ చేశారు.

## మంత్రి మండిపల్లిని కలిసిన ఒంటిమిట్ట టిడిపి నాయకులు



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలో నెలకొన్న సమస్యలు, ప్రస్తుతము జరగనున్న జడ్పిటిసి ఎన్నికలపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండేపల్లి రాంప్రసాద్ రెడ్డి ని గురువారం రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్ నందు ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు కలిశారు. వారు ఆయనకు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలంలో నెలకొన్న సమస్యలను పూస గుచ్చినట్లు వారికి వివరించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతము జరగనున్న జెడ్పిటిసి ఎన్నికల విషయమై వారితో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందని, వారు అదులకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, మండల సీనియర్ నాయకుడు క్లాస్ 1 కాంట్రాక్టర్ ఎస్వీ రమణ, రాజంపేట బీసీ సెల్ టిడిపి అధ్యక్షులు ఎంవి రమణ, చింతరాజుపల్లి సర్పంచ్ ప్రతినిధి బొడ్డే వెంకటరమణ నాయుడు, పత్తి సుబ్బరాయుడు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి బి రామదాసు, లక్ష్మీరెడ్డి నామాల వెంకటయ్య జి మౌలాలి కొత్తపల్లి ఆంజనేయులు, డాక్టర్ కృష్ణ, సురేష్, రాజు, జైసింహరెడ్డి, మల్లేశ్వరి యాదవ్, రాజారెడ్డి, రోశయ్య, ఆలూరు వెంకట సుబ్బయ్య, ఆలూరు నరసింహులు, ప్రతా పరెడ్డి,నరేష్, రమణ, వార్డ్ నెంబర్ రమణ, అనంతయ్య, సురేష్ కుమార్, రాజు, కత్తి ఐవరయ్య, రామ సుబ్బారెడ్డి, మాధవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు నామాల వెంకటసుబ్బయ్య, కొండమాచ పల్లె గ్రామ కమిటీ అధ్యక్షుడు సాదుశ్రీనివాసులు,కామరాజు,గిరీష్ కుమార్, లక్ష్మీరెడ్డి వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కూటమి సర్కార్

### మాజీ మంత్రి పెద్దిరెడ్డి వాస్తవాలు గ్రహించి మాట్లాడాలి - టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ విమర్శలు



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని,ఇటీవల వైఎస్ఆర్సిపి మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూటమి పాలనలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో గుర్తుకురాని రైతులపై మాజీ మంత్రి పెద్దిరెడ్డికి అకస్మాత్తుగా ప్రేమ పుట్టుకొచ్చిందంటూ ఎద్దేవా చేశారు.గత వైకాపా ప్రభుత్వం ధరల 3 వేల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చి అమలుపరచ లేదన్నారు.ఒకవేళ ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ఉంటే ప్రస్తుతం టమోటో పంటకు గిట్టుబాటు ధర కల్పించే అవకాశం ఉండేదన్నారు.టమోటో,వరి ధరలు ఏపీలోనే దేశవ్యాప్తంగా తగ్గుముఖంగా ఉన్నాయని ఈ విషయాలను గ్రహించాలన్నారు.మామిడి రైతులను ఆదుకునే ఉద్దేశ్యంతో కూటమి ప్రభుత్వం తోతాపురి రకానికి కేజీకి రూ.4 ప్రోత్సాహకం అందిస్తోందని గుర్తుచేశారు. అదేవిధంగా వరి,పొగాకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు.గత ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధితో కలిపి రైతు భరోసా ఏడాదికి రూ.13500 ఇస్తే,ప్రస్తుత కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందిస్తున్నామ న్నారు.అధికారం పోయినా వైసిపి నాయకుల అహంకారం తగ్గలేదన్నారు.ఇటీవల జగన్ పర్యటనలో సింగయ్య అనే దళితుడు కాన్వాయ్ కింద పడి చనిపోతే పట్టించుకోకుండా మానవత్వాన్ని మంటగలిపారన్నారు.అక్కడ కేవలం మూడు వాహనాలు,100 మందికి మాత్రమే పోలీసులు అనుమతిస్తే పరామర్శ పేరుతో బలప్రదర్శనలు చేస్తూ వేలాదిగా తరలివచ్చి ముగ్గురు అమాయకుల మృతికి కారణమయ్యారని విమర్శించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే,యువతను రెచ్చగొట్టి రౌడీయిజయాన్ని పెంచి పోషిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్,ఇతర మంత్రులు రాష్ట్రాన్నిఅభివృద్ధిపథంలో నడిపిస్తున్నారన్నారు.దీనినిఓర్చుకోలేని వైసిపి నాయకులు అసత్యఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. వైఎస్ ఆర్సిపిని,ఆ పార్టీ నాయకులను నమ్మే పరిస్థితులు రాష్ట్ర ప్రజలు లేరని స్పష్టం చేశారు.ఇకనైనా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.

# టి.బి.ముక్త్ భారత్ అభియాన్ విజయంతం చేద్దాం

### - ఆడిషనల్ డి.ఎం.ఎచ్.ఓ డాక్టర్ రమేష్ బాబు పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** టి.బి.ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఆడిషనల్ డి.ఎం.ఎచ్.ఓ డా రమేష్ బాబు పేర్కొన్నారు.గురువారం అన్నమయ్య జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఆడిషనల్ డి.ఎం.ఎచ్.ఓగా బాధ్యతలు చేపట్టిన డా.రమేష్ బాబు మదనపల్లి క్షయ నివారణ ఉద్యోగులతో సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ జిల్లాలో టిబి,లేప్రసి, ఎయిడ్స్ నివారణకు తనవంతు కృషి చేస్తానని, అన్నమయ్య జిల్లా ను అన్ని ఇండికేటర్లలో నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించడానికి కృషి చేయడం జరుగుతుం దని,ఇందుకు పాత్రికేయల సహకారం అందివ్వాలని కోరారు.ఈ సందర్భంగా టిబి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా చేపట్టిన టి.బి ముక్త్ భారత్ అభియాన్ టిబి ఇంటెన్సిఫైడ్ కార్యక్రమం జూన్ నెల నుండి జిల్లాలో అన్ని ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణాలలో మరియు గ్రామాలలో టిబి కేసులను వేగంగా గుర్తించడం,మరణాలను తగ్గించడం కొత్త కేసులను గుర్తిండం వంటి అంశాలే ప్రధాన లక్ష్యంగా ప్రారంబించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముందస్తుగా గ్రామ మరియు పట్టణాలలోగల సచివాలయం వారిగా ముందస్తు మైక్రో యాక్షన్ ప్లాన్ తీసుకొని,పట్టణాలలోపంచాయతీలలో టిబి ఛాంపియన్ల సహకారంతో టిబి వ్యాధి మీద అవగాహన కల్పిస్తూ నిర్ధారిత టిబి పేషంట్లకు దాతల సహకారంతో న్యూట్రీషన్ కిట్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంమదనపల్లిటిబి మెడికల్ ఆఫీసర్ డా.శ్రీధర్ క్షయ నివారణ ఉద్యోగులుదయాలన్,ప్రభాకర్,శాంతి,వనజ కుమారి, సుశీల, తరుణ్, సూపర్‌వైజర్లువిజయ కుమారి,బి.సి రెడ్డెమ్మ,మహి ఆరోగ్య కార్యకర్తలు ఏ.ఆర్.టి సిబ్బందిపురుషోత్తం,భరత్,మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల వినియోగంతో యువత భవిష్యత్తు అంధకారం

– విశ్వం కళాశాల విద్యార్థులు,అధ్యాపకుల ఆధ్వర్యంలో ర్యాలీ






**కురబలకోట,మేజర్‌న్యూస్ :** కురబలకోట మండలం అంగళ్లకు సమీపంలో ఉన్న విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు చదువుతున్న ఎంబీఏ ఎంసీఏ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి హర్షద్ అలీ మరియు క్రీడాకారుల ఉపాధ్యాయులు గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగ నిరోధక దినోత్సవం పురస్కరించుకొని మదనపల్లి మిషన్ కాంపౌండ్ నందు జరిగిన మాదక ద్రవ్యాలు విని యోగం నిర్మూలన కార్యక్రమం నందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లి సబ్ కలెక్టర్ వై.మేఘస్వరూప్ ఐఏఎస్, డి.ఎస్.పియస్.మహేంద్రమదనపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యా యులుపోలీసుఅధికారులు ప్రజాప్రతినిధులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైె సబ్ కలెక్టర్ వై.మేఘ స్వరూప్ మాట్లాడు తూ మాదకద్రవ్యాల వినియోగంయువతనుశారీరకంగా మానసికంగా ఆర్థికంగా విద్యార్థుల కుటుంబాలను నాశనం చేస్తాదని వాటికి చాలా దూరంగా ఉండాలని కొనియాడారు. అదేవిధంగా డి.ఎస్.పి ఎస్.మహేంద్ర మాట్లాడుతూ మాదకద్రవ్యాలు చాలా ప్రమాదకమని, వాటినిఎవరైనా వినియోగి స్తుంటే వెంటనే పోలీస్ హెల్ప్ లైన్ నెంబరుకి వివరాలు అందజేయాలని,ఈ విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలనితెలియ జేశారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా విద్యా ర్థులందరూ బాగా చదువుకొని డ్రగ్స్ కు చాలా దూరంగా ఉండాలని ఎవరైనా వాటిని వినియోగిస్తే అలాంటివారిని కౌన్సిలింగ్ చేసి వాటికి బానిసలుకాకుండా వారి కుటుంబాలను కాపా డాలనితెలి యజేశారు. తరువాత మిషన్ కాంపౌండ్ నుండి మల్లికార్జున సినిమా థియేటర్ వరకు అందరూ ర్యాలీలో పాల్గొని సభ్యసమాజానికి ఈడ్రగ్స్ వినియో గంపైవివిధరకాల కొటేషన్లనుచూపారు. ఈసందర్భంగావిశ్వం ఇంజ నీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ విద్యార్థులందరికీ మంచి, చెడుల గురి ంచి ప్రతిఒక్కరుఅవగాహన కలిగిఉండాలని ప్రతి విద్యార్థి మారకద్ర వ్యాలుఎప్పుడువినియోగించనని ప్రతిజ్ఞచేయిస్తూఉండాలని తెలియ జేశారు. తల్లిదండ్రులు ప్రతినిమిషం విద్యార్థులను గమనిస్తూ ఉండాలని తెలియజేశారు.

# హార్సిలీహిల్స్ ని అభివృద్ధి చేయమంటే అమ్ముకుంటారా..!

– సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కే.మురళి విమర్శలు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఒక పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ ను ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్టియు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కృష్ణప్ప,మురళి మాటా ్లడుతూ దేశంలోనే గొప్ప చరిత్ర కలిగిన హార్సిలీ హిల్స్ ని అభివృద్ధి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేసి ఆహ్వానిస్తోందన్నారు. పతాంజలి యజమాని రాందేవ్ బాబా తన వ్యాపార విస్తరణ కోసం మంచి వాతావరణ ఉంటుందని గుర్తించి హార్సిలీ హిల్స్ కొండను కాజేయడానికి ప్రయత్నం చేస్తున్నారని,ఈ ప్రక్రియ రెండు మూడు నెలలుగా జరుగుతుందని, అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం యోగా డేలు నిర్వహించి 300 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందన్నారు. ఇప్పుడు యోగా గురువుకు హార్సిలీ హిల్స్ ను బహుమతిగా ఇవ్వడానికి పూనుకుందని,బాబా యోగా ముసుగులో హార్సిలీహిల్స్ ని కాజేసే ప్రయత్నం చేస్తున్నార న్నారు. చరిత్ర కలిగిన హార్సిలీహిల్స్ ని అభివృద్ధి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేట్ యజమాని రాందేవ్ బాబాకు అప్పగించడం సరైంది కాదని,దీనిని సిపిఐ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. ఒక దోపిడీదారుడికి ప్రభుత్వ యంత్రాంగం ఐఏఎస్,ఐపీఎస్,రెవెన్యూ యంత్రాంగం పూర్తిగా రాచమర్యాదలు అందిస్తూ వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ప్రభుత్వంకి చేతనైతే హార్సిలీ హిల్స్ కి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, టూరిజం డెవలప్ చేయాలే తప్ప కార్పొరేట్ సంస్థలకు అప్పగిసు ్తన్నారనిఆరోపించారు. హార్సిలీ కొండపై ఒక సెంటు భూమిని ఎవరికైనా అప్పజెప్పితే ప్రజాసంఘాలు,ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామనివారు హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులుచంద్రశేఖర్,దివాకర్,నారాయణమ్మతదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, మత్తు పానీయాలు వద్దు భవిష్యత్తు ముద్దు : తహసిల్దార్ అమర్నాథ్




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** సమాజంలో ఉన్న పౌరులు మత్తు జోలికి వెళ్లకుండా భవిష్యత్తునే ముద్దుగా ఉండాలన్న మాటలను రైల్వేకోడూరు తహసిల్దార్ అమర్నాథ్ అన్నారు గురువారం డ్రగ్స్, మత్తు పానీయాలకు వ్యతిరేకంగా పట్టణంలో తహసిల్దార్ కార్యాలయము నుండి బస్టాండు కూడలి వరకు భారీ నినాదాలతో హెరీరెత్తించారు. ఈ కార్యక్రమానికి షిరిడి సాయి జూనియర్ కళాశాల, ఎస్వి జూనియర్ కళాశాల పట్టణానికి చెందిన పలు పాఠశాలలకు చెందిన వందలాదిమంది విద్యార్థులతో పాటు వెలుగు,ఐసిడిఎస్, సిబ్బందితో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు మత్తుపై యువత అప్రమత్తంగా ఉండాలని మత్తు పానీయాలకు మరింత దూరంగా ఉండాలని ఆయన సూచించారు ఇటీవల కాలంలో గంజాయి, కొకైన్, మత్తుపదార్థాలు తీసుకొనుట వలన పలు అనర్థాలకు గురి అవుతున్నారని వీటిపై ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని – వీటికి యువత సుదూరంగా ఉండాలని కోరారు బాధ్యత గల విద్యార్థులు మరియు యువత వీటిని వ్యతిరేకించి సమాజంలో మంచి మార్గాన్ని ఎంచుకొని తల్లిదండ్రులకు పాఠశాలలు, కళాశాలలకు మంచి పేరు తీసుకురావాలని తాసిల్దార్ అమర్నాథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగార్జున, వెలుగు ఏసీ మల్లికార్జున రాజు, ఏపీఎం వసుంధర, ఐసిడిఎస్, సిడిపిఓ, ఆర్ఏ లక్ష్మీదేవి, టిడిపి నాయకులు పోతురాజు నవీన్, హేమరాజ్, ఉంగరాల బ్రదర్స్, వీఆర్వోలు అరవ వెంకటయ్య, దర్బార్ భాష, ఈశ్వరయ్య, స్థానిక సీఐ హేమ సుందర్రావు, ఎస్సై లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం...

డిఎల్డిఓ అమర్నాథ్



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం తంబళ్లపల్లె నియోజకవర్గ పరిధిలోని ములకలచెరువు, పెద్దతిప్ప సముద్రం, తంబళ్లపల్లె, బి కొత్తకోట,పెద్ద మండ్యం మహిళా సర్పంచులకు శిక్షణా తరగతులు ప్రారంభించారు. తొలుత అధికారులు, మహిళ సర్పంచులతో కలిసి గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరండిఎల్డిఓ అమర్నాథ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూరాణిస్తున్నారనితెలిపారు. గ్రామస్థాయిలోమహిళాసర్పంచులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొని గ్రామాల అభివద్ధిలో కీలక భూమిక పోషించేందుకు ఈ శిక్షణ తరగతులుఎంతగానోఉపకరిస్తాయని తెలిపారు. గ్రామాలలో అభివద్ధికి మహిళా సర్పంచులు నిర్వహించాల్సిన బాధ్యతలు, విధుల గురించి ట్రైనింగ్ అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరి నారాయణ, ఈవోపీఆర్డి మోహన ప్రతాప్, బ్రహ్మానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయస్థాయి వెల్నెస్ సెంటర్ ఏర్పాటుకు కృషి

– జాతీయ యోగా గురువు రాందేవ్ బాబా స్పష్టం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్‌లో జాతీయ యోగా గురువు రాందేవ్ బాబా పర్యటించారు. ఇందులో భాగంగాహార్సిలీకొండపైపరిసర ప్రాంతాలన్నీ కలియ తిరుగుతూ,ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ,పర్యాటక కేంద్రం యొక్క ప్రాముఖ్యతను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. హార్సిలీ హిల్స్ నందు అంతర్జాతీయస్థాయి వెల్నెస్ సెంటర్ (మానసిక శ్రేయస్సు)ను ఏర్పాటు చేస్తామని హర్సిలీ హిల్స్ యొక్క ప్రకృతి అందాలు తనను ఎంతగానూ కట్టిపడేశాయని చెప్పుకొచ్చారు. గొప్పచరిత్ర కలిగిన హార్సిలీహిల్స్ నందు సామాజిక, సాంస్కృతిక ఆధ్యాత్మిక కేంద్రాలను ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో కాకుండా అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని బాబా రాందేవ్ తెలిపారు. యోగా,ధ్యానంతో మానవుడు పరిపూర్ణత సాధిస్తాడన్నారు. కావున ప్రజలం తా యోగాను జీవన ప్రక్రియలో భాగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగ భూషణం, మండల అధికారులు, పర్యాటకశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత రాష్ట్రానికి సహకరించాలి

– సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి

**కలికిరి మేజర్‌న్యూస్:** మాదకద్రవ్యాల రహిత రాష్ట్రానికి ప్రజ లందరూ సహకరించా లని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా గురువారం సీఐరెడ్డి శేఖర్ రెడ్డి , ఎంపీడీవో భానుమూర్తి రావు, తాసిల్దార్ పాములేటి, విద్యాధికారి ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలనఅనేక సమస్యలు కలిగి ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలు వైపు వెళ్లి తమ జీవితాలను నాశనం చేసు కుంటున్నారని దీనిపైప్రతితల్లిదండ్రులు,ప్రజలు సహకరించి మాధకద్రావ్యాలనువినియోగించు వారిని, వ్యాపారంచేయువారినికనుగొని, వారి వంతుగాపోలీస్‌వారికిసమాచారం అందించాలని కోరారుఆశకార్యకర్తలు, ఆరో గ్య సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి కృషి...



### ఇంచార్జ్ ఎంపీడీవో థామస్ రాజా

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలంలో పారిశుధ్యం మెరుగు తోపాటు అన్ని రంగాలలో అధికార పార్టీనాయకులు,ప్రజాప్రతినిధులు,అధికారుల సహకారం తో మండలాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తానని ఇన్చార్జిఎంపిడిఓ థామస్ రాజా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 12 సచివాలయాలు పరిధిలోని పంచాయతీల మారుమూల గ్రామాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగు పరచడంతో పాటు తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, తదితర అంశాలపై దృష్టి సారించనున్నట్లు చెప్పారు. సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించి ప్రతినిత్యం క్షేత్ర స్థాయిలో సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు.

# పెనగలూరు అధ్యక్షుడు తిరుపాల్ కు పరామర్శ



**రాజంపేట,మేజర్‌న్యూస్** : పెనగలూరు విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘ అధ్యక్షుడు తిరుపాల్ నిన్న జరిగిన చిన్నపాటి ప్రమాదంలో వాహనం అదుపుతప్పి కింద పడి తలకు బలమైన గాయం అవ్వడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షులుమల్లు సుబ్బ నరసారెడ్డి రాజంపేట ప్రభుత్వఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న తిరుపాల్‌దగ్గరకు వెళ్లి పరామర్శించి రావడం జరిగింది. సుబ్బ నరసారెడ్డి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు వాహనం నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొని నడపవలనని, తొందరపడి నడపడం వలన వాహనం అదుపు తప్పే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి వాహనం నడిపేటప్పుడు చాలా జాగ్రత్తగా పరిమిత స్పీడుతో వాహనం నడపాలని కోరడం జరిగింది. గాయాల పాలైన తిరుపాల్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది.